# Andhra Prabha

# నిర్మల్ : ఖాళీగా ఉన్న పారామెడికల్ పోస్టులను భర్తీ చేయాలి

– డయాగ్నోస్టిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమేశ్కుమార్

తెలంగాణలోని ఆయా జిల్లాల్లో ఖాళీగా ఉన్న పారామెడికల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ డయాగ్నోస్టిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమేశ్కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వాణి విద్యానికేతన్లో నిర్మల్ డివిజన్లో డయాగ్నోస్టిక్ సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని పది జిల్లాల్లో 10వేల మంది డయాగ్నోస్టిక్ కేంద్రాల ద్వారా ఉపాధి పొందుతున్నారన్నారు. వైద్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర నిర్వహకులకు హెల్తుకార్డులు అందించాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్రూం పథకాన్ని వర్తింపజేయాలన్నారు. అన్ని జిల్లాల్లో సమావేశాన్ని నిర్వహించి ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యాదాద్రి, నిర్మల్ డివిజన్ నాయకులు నేరెళ్ల హన్మంతు, సంతోష్, వెంకట్, ప్రదీప్, జ్ఞానేశ్వర్, కిషన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.